## ఈవారం కథ

# దొంగసొమ్ము

కలపర్తి సత్యం

“ఏరా ఇంటర్వ్యూ ఎలా జరిగింది?” లోపలికి వస్తూనే ప్రశ్నించాడు రవి.

అటు తిరిగి పడుకున్న చంద్ర నుండి ఏమీ సమాధానం రాకపోవడంతో “ఏరా నిద్రపోతున్నావా?” అంటూ దగ్గరగా వెళ్ళి చంద్రాన్ని ఇటు తిప్పాడు రవి.

మత్తుగా కళ్ళు విప్పి చూసారు చంద్రం. “బాగానే ఆన్సర్స్ చెప్పాను. రిజల్ట్ ఎలా వుంటుందో తెలియదు” నీర్సంగా అన్నాడు చంద్రం.

“అద్సరే ఏమిటలా వున్నావ్?”

“ఇంటర్వ్యూ నుండి వస్తుంటే వాంతయ్యింది అంతే...”


వాంతి అవటానికి నీ కడుపులో ఏముందిరా? మంచినీళ్ళు తప్ప? బదులుగా నవ్వాడు చంద్రం.

రవికి చాలా బాధ కలిగింది. తను ఆకలిని, బాధను ఓర్చుకోగలడు. కాని చంద్రం అలా కాదు. ఇప్పటికి ఐదు రోజుల నుంచి కడుపులోకి ఏమీ పోలేదు ఆహారం. మరోరోజు ఇలాగే గడిస్తే తన సంగతేమోకానీ చంద్రం పరిస్థితి మరింత అధ్వాన్నంగా తయారు అవుతుంది. ముందేదైనా కడుపులో ఆహారం పడాలి. ఇద్దరి దగ్గరా పైసా లేదు ఎలా?” ఆలోచిస్తున్న రవి చూపు ఓ మూల తక్కున నిలిచిపోయింది. వెంటనే చంద్రంతో “ఒరేయ్ టిఫిన్ చేసొద్దాం పద” అన్నాడు.

చంద్రం ఆశ్చర్యంగా చూసి “డబ్బు లెక్కడివిరా?” అన్నాడు.

“అదంతా నీకనవసరం. ఈ వీధి చివర కొత్తగా హోటల్ పెట్టారు. అక్కడ ఈ రోజు మనిద్దరం టిఫిన్ చేయబోతున్నాం. లే... త్వరగా పద”

రవి వైపు అనుమానంగా చూస్తూ మెల్లిగా లేచి నిలబడి “పద” అన్నాడు చంద్రం.



రవి కూడా లేచి నిలబడి గదిలో ఓ మూలకు వెళ్ళి అక్కడ దేన్నో కాలితో తన్ని వంగొని జేబులో వేసుకున్నాడు.

"ఏమిట్రా అది?" అనుమానంగా ప్రశ్నించాడు చంద్రం.

"మన ఆకలి తీర్చే అక్షయపాత్ర... సర్లే నీకు చెప్పినా అర్థంకాదు పద" అన్నాడురవి.

ఇద్దరూ రూమ్‌కి తాళం వేసి బయటకు వస్తుండగా ఇంటి ఓనర్ ఎదురయ్యాడు.

"ఏం నిరుద్యోగులూ ఉద్యోగం దొరికిందా?" అన్నాడు ఓనర్.

"లేదండీ. మా ప్రయత్నం చేస్తున్నాం" అన్నాడు రవి.

"మీకుద్యోగం దొరికేదెప్పుడు, మీరు నాకు అద్దె కట్టేదెప్పుడు? ఇంకో నెల టైమిస్తున్నా. ఈలోగా రూమ్ రెంట్ కట్టారా సరే. లేదంటే... ఖాళీ చెయ్యాల్సిందే? అర్థమయిందా?"

"అయ్యిందయ్యిందండి" కోరస్‌గా అన్నారు మిత్రులిద్దరూ.

"ఊ... వెళ్ళండి"

అమ్మయ్య... అనుకుంటూ హోటల్ వైపు అడుగులేసారు మిత్రులిద్దరూ.

*  *  *

"ఏం తింటావురా?" హోటల్లో కుర్చీలో కూర్చుంటూ ప్రశ్నించాడు రవి.

"డబ్బులు" – గొణిగాడు చంద్రం.

"అబ్బా... ఆ గొడవ నాకొదిలెయ్" అన్నాడు రవి.

అప్పుడే అక్కడకు వచ్చిన సర్వర్‌తో "ఇడ్లీ, చపాతి, గారె, దోశె అన్నీ రెండేసి ప్లేట్స్ చొప్పున చప్పున పట్రా" అన్నాడు రవి. అన్నీ ఒకేసారి ఆర్డర్ చేసిన తన్ని వింతగా చూస్తూ అక్కడ నుండి వెళ్ళిపోయాడు సర్వర్.

చంద్రం ఇంకా బిత్తరచూపులు చూడడం గమనించి "భయంలేదు... నిన్నెవరు కట్టెయ్యరు గాని ధైర్యంగా టిఫిన్ చెయ్" అన్నాడు రవి అతని భుజం తడ్తూ.

ఈలోగా సర్వర్ వాళ్ళు ఆర్డర్ చేసినవి తీసుకురావడంతో మిత్రులిద్దరూ వాటి మీద ఆత్రంగా దాడిచేయడం ప్రారంభించారు.

లాస్ట్ ఐటమ్‌గా ఇడ్లీ తింటున్న రవి ఠక్కున ఆగిపోయి తనని ఎవరన్నా పరిశీలిస్తున్నారేమోనని ఓసారి ఆ రూమంతా చూశాడు. ఎవరి గొడవలో వాళ్ళుండడం గమనించి అంతకు ముందు రూమ్‌లో మూల తను చంపిన బొద్దింకను జేబులో నుండి చాలా ఫాస్ట్‌గా సాంబారున్న గిన్నెలో వేసాడు. అది గమనించిన చంద్రం "ఏమిట్రా అది?" అనడిగాడు.

"నువ్వు కాస్సేపు నోర్మూసుకో. జరిగేది చూడు" అంటూనే అటుగా వెళ్తున్న సర్వర్‌ని "ఏయ్ ఇట్రా" అంటూ పిలిచాడు రవి.

"ఏం సార్?" వినయంగా అడిగాడు సర్వర్.

"ఏంటిది?" సాంబారు గిన్నెలో నుంచి బొద్దింకను బైటికి తీస్తూ అడిగాడు రవి.

"క్షమించండి సార్, పొరపాటు జరిగిపోయింది. మరో ప్లేటు తీసుకువస్తాను" అన్నాడు గడగడ వణుకుతూ సర్వర్.

"ఏంట్రా నువ్వు మరో ప్లేట్ తీసుకువచ్చేది? చచ్చిన బొద్దింకల్నా?" అంటూ విసురుగా లేచి సర్వర్ చొక్కా పట్టుకున్నాడు రవి బిగ్గరగా అరుస్తూ. అప్పటికే చుట్టూ వున్న జనాలు విచిత్రంగా చూస్తున్నారు వాళ్ళని. చంద్రం నిర్ఘాంతపోయాడా సంఘటనకు.

"గట్టిగా అరవకండి సార్. ఈ ఒక్కసారికి వదిలేయండి" ప్రాధేయపడ్డాడు సర్వర్.

"అరిస్తే ఏంటి? జనాల ప్రాణాలతో ఆటలాడుకుంటున్నారా?" మరింతగా రెచ్చిపోతూ ప్రశ్నించాడు రవి.

అప్పుడు చూశాడు ఆ హోటల్ ఓనర్ జరుగుతున్న గొడవని. కౌంటర్‌ని పక్కనున్న వ్యక్తికి అప్పజెప్పి పరుగు పరుగున రవి దగ్గరకు వచ్చి "ఏం జరిగింది సార్" అన్నాడు.

"ఏం జరిగిందా? నువ్వేనా ఓనర్‌వి. సాంబారులో బొద్దింక వచ్చింది" అంటూ బొద్దింక పడ్డ సాంబారు గిన్నెను అతనికి చూపాడు రవి.

"క్షమించండి సార్! ఏదో పొరపాటు జరిగిపోయింది" అన్నాడు ఓనర్.

"ఏంటయ్యా పొరపాటు. అదేం కుదర్దు. హెల్త్ ఆఫీసర్‌కి ఫోన్ చేసి విషయమంతా చెప్పేతీరతా" అన్నాడు.

"వద్దు సార్! అంతపని చేయకండి. కొత్తగా ఈ వ్యాపారం ప్రారంభించా. ఇలాంటి పరిస్థితుల్లో మీరిలా గొడవ చేస్తే రేపట్నుంచి నా హోటల్‌కి ఎవరూ రారు సార్. ప్లీజ్ సార్. ఈ ఒక్కసారికి క్షమించండి."

"సర్లే ఈ ఒక్కసారికి వదిలేస్తున్నా. మళ్ళీ ఇలాంటి పొరపాటు జరిగిందో..."

"అబ్బే, అలాంటిదేమీ జరగదు సార్. మీరు కూర్చోండి."

"ఊ..." అంటూ కుర్చీలో కూలబడ్డాడు రవి.

"ఏం ఇంకా చూస్తూ నిలబడతావు? సార్‌కి మరో రెండు ప్లేట్ ఇడ్లీ, టీ తీసుకురా ఫో" అన్నాడు ఓనర్ సర్వర్‌నుద్దేశించి.

"అలాగే సార్" అంటూ అక్కడ నుండి పరుగెత్తాడు సర్వర్.

"చాలా థాంక్స్ సార్. టిఫిన్ చేసి, టీ తాగి వెళ్ళండి సార్... బిల్లు కట్టక్కర్లేదు మీరు... వేరేలా భావించకండి.. మీరు ఈ గొడవ ఇంతటితో ఆపేశారు. దానికి కృతజ్ఞతగా... వుంటా సార్" అంటూ వెళ్ళిపోయాడు హోటల్ ఓనర్.

రవి తనలో తాను నవ్వుకొని మిత్రుడి వంక చూసాడు. చంద్రం అతని వంకే పరీక్షగా చూడసాగాడు.

అది గమనించి "ఏంట్రా అలా చూస్తున్నావ్?" అడిగాడు రవి.

## బ్లాక్ కామెడీ

సెట్‌లో నాయిక పుట్టిన రోజు పండుగ వైభవంగా షూట్ చేస్తున్నారు. జూనియర్ ఆర్టిస్టులతో సెట్ కిటకిటలాడి పోతుంది. వున్నట్టుండి కరెంటు పోయింది. సెట్ అంతా చీకటైపోయింది. "ఎవ్వరూ కదలకండి ఎక్కడివాళ్ళు అక్కడే వుండండి కరెంటు రాగానే షాట్ తీసేద్దాం" అని డైరెక్టర్ అరిచాడు.

అంతా అలాగే వుండిపోయారు. ఇంతలో "ఎంత నీ పేరు నాగేశ్వరావయితే మాత్రం ఏందీ ఏసాలు? తియ్ సెయ్ తియ్" అన్న ఆడ గొంతు వినపడింది.

త్వరలో....
ఓ కాలేజీ లెక్చరర్ రాస్తున్న సీరియల్
స్వీట్ సె×టీన

"మవ్వు చేసిన పనిని" అన్నాడు చంద్రం.

"తప్పదు. మన ఆకలి తీరాలంటే మరో మార్గం లేదు"

"అందుకని... మరో మనిషిని మోసం చెయ్యాలా!" కోపంగా అడిగాడు చంద్రం.

"మోసం... ఈ ఓనర్ ఎలా కట్టాడో తెలుసా ఇంత పెద్ద హోటల్ని? చాలా మందిని మోసం చేసే..."

"అందుకని... మవ్వు అతన్ని మోసం చెయ్యాలా? మవ్వెవరివి అతని తప్పొప్పుల్ని ఎంచడానికి?"

"సరే ఇప్పుడేం చేద్దాం?" విసుగ్గా అడిగాడు రవి.

"నిజం చెప్తా"

"చెప్పి... ముందు తన్నులు తింటావా? ఆ తర్వాత బిల్లు కట్టలే వందుకు పప్పు రుబ్బుతావా?" కోపంగా అన్నాడు రవి.

గతుక్కుమన్నాడు చంద్రం ఆ ప్రశ్నకి. నిజమే నిజం చెబితే గొడవే. అలా అని మోసం చేసి తన కడుపు నింపుకోవడం .... అన్న విషయం ఎందుకో మింగుడుపడడం లేదు చంద్రానికి.

సర్వర్ మళ్ళీ తెచ్చిన టిఫిన్‌ను పూర్తి చేశారు. సర్వర్ బిల్లు తేలేదు. రవికి ఆనందంగా వుంటే చంద్రానికి మాత్రం ఇబ్బందిగా వుంది.

వాళ్ళిద్దరూ హోటల్ నుంచి బయటకు వచ్చేస్తుండగా "జరిగింది మర్చిపోండి సార్... మా హోటల్‌కి వస్తూ వుండండి" అన్నాడు ఓనర్.

"అలాగే... మీరు సాంబారులో బొద్దింకల్ని వేయనంటే..." అన్నాడు రవి నవ్వుతూ.

ఓనర్ కూడా సిగ్గుగా, మొహమాటంగా నవ్వాడు.

మిత్రులిద్దరూ రోడ్ మీద నడవసాగారు. చంద్రం ఇంకా సీరియస్‌గా వుండడం గమనించి "సారీ" అన్నాడు రవి.

"దేనికి?" అడిగాడు చంద్రం.

"ఇలాంటివి నీ కిష్టం వుండదని నాకు తెల్సు... కాని ఇందాక నీ పొజిషన్ చూసి భయమేసింది. తప్పనిసరి పరిస్థితుల్లో ఇలా చేయవలసి వచ్చింది."

"ఇట్సాల్‌రైట్, ఇలాంటివి మరోసారి రిపీట్ కాకుండా చూడు. ముఖ్యంగా నేనుండగా –"

"తప్పకుండా"

తర్వాత ఇద్దరూ మౌనంగా నడవసాగారు. కొద్ది దూరం నడవగానే చంద్రం చటుక్కున ఆగి కడుపును చేత్తో పట్టుకున్నాడు. ఐదు రోజులుగా ఏమీ తినగపోవడం, ఈ రోజు హెవీగా కడుపు నిండా పట్టించడంతో కడుపులో వామ్టింగ్ సెన్సేషన్ కలగసాగింది. తట్టుకోలేకపోయాడు చంద్రం. రోడ్డువారగా వెళ్ళి భళ్ళున వాంతి చేసుకున్నాడు. తిన్నది మొత్తం బయటకు వచ్చేసింది.

"ఏమయిందిరా?" కంగారుగా మిత్రుడి భుజంపై చేయి వేస్తూ అడిగాడు రవి.

కొద్దిగా తేరుకుని "దొంగ సొమ్ము కదూ? కడుపులో ఇమడలేదు" అన్నాడు చంద్రం.

రవి స్టన్‌అయ్యాడు చంద్రం ఆ మాటల్ని ఎవర్ని ఉద్దేశించి అన్నాడో అర్థంకాక. ●

## చరిత్రలో మీ పుట్టినరోజు పెళ్ళిరోజు



నా పుట్టిన రోజు ఆగస్టు 23వ తేదీ. నేను 23-8-87లో బెంగుళూరులో పుట్టాను. ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు, నాటకకర్త, కవి బెల్లంకొండ రామదాసు అదే తేదీన జన్మించారు.

— హారిక ఎ. ముత్యాల,
బెంగుళూరు



నా పుట్టినరోజు 07-02-1968, పెళ్ళి రోజు 07-03-1993. సాహిత్య పరిశోధకులు వేటూరి ప్రభాకరశాస్త్రి (1888లో), ఆంగ్ల రచయిత చార్లెస్ డికెన్స్ ఫిబ్రవరి 7న పుట్టారు. తెలుగు రచనా లోకంలో 'మా గోఖలే'గా ప్రసిద్ధి చెందిన మాధవపెద్ది గోపాలకృష్ణ గోఖలే పుట్టిన రోజు మార్చి 7.

— ఎస్. గాయత్రీ భాస్కర్,
కరణంగారి వీధి,
— పటమట,
విజయవాడ



నా పుట్టిన రోజు 14 ఏప్రిల్. అదే రోజు డాక్టర్ అంబేద్కర్ జయంతి. ఆయనకు వంద సంవత్సరాలు నిండిన సందర్భంగా జాతీయ శెలవు దినంగా ప్రకటించారు. వెనకబడిన జాతివారి అభివృద్ధి కోసం కృషిచేసి పోరాడిన గొప్ప వ్యక్తి పుట్టిన రోజు నా పుట్టిన రోజు ఒకటే కావడం నాకు ఎంతో ఆనందంగా వుంది. ముఖ్యంగా ఆ రోజు స్కూళ్ళు, ఆఫీసులు అన్నీ సెలవు. అందరం ఇంట్లో వుండి నా పుట్టిన రోజు జరుపుకుంటాం.

— నందిమళ్ళ ప్రభావతి,
గ్వాలియర్



మహామనీషి పద్మశ్రీ డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు గారి పుట్టిన రోజు సెప్టెంబర్ 20. అదే రోజు నా పుట్టిన రోజు రావడం నాకు ఎంతో గర్వకారణం.

— నందం శ్రీనివాసరావు
మచిలీపట్నం




శ్రీచక్ర సిమెంట్ నే వాడండి

SHREE CHAKRA CEMENT

ULTIMATE PROTECTION

శ్రీచక్ర సిమెంట్

43 GRADE

అత్యుత్తమ రక్షణ

GOLDSTAR CEMENTS LTD.
NARASIMHAPURI, GUNTUR DIST.

GOLDSTAR GROUP OF INDUSTRIES
GOLDSTAR CHAMBERS, AMEERPET, HYDERABAD – 500 016.

సిరులు పొందండి!